క్లుప్తంగా

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



పెర్కిట్(ఆర్మూర్): అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ సొసైటీ ఆధ్వర్యంలో చేపడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, డీసీవో శ్రీనివాస్ రావుతో కలిసి బుధవారం పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు వెంటవెంటనే తరలించాలని సూచించారు. క్లస్టర్ ఆఫీసర్ స్వప్న, సొసైటీ కార్యదర్శి పాల్గొన్నారు.

శరవేగంగా మున్సిపల్ ఆడిట్



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్‌కు సంబంధించిన 2024–25 సంవత్సరం ఆదాయ, వ్యయాలపై బుధవారం అధికారులు ఆడిట్ నిర్వహించారు. ఇంజినీరింగ్ విభాగం, ఆర్వో విభాగంనకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆడిట్ అధికారులు జోర్‌మాల, చంద్రలేఖ, శివప్రసాద్, సుదర్శన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లను త్వరగా అందించాలి



రుద్రూర్: విద్యార్థులకు అవసరమగు సర్టిఫికెట్లను త్వరగా అందించాలని, జాప్యం చేయడం సరికాదని సీపీఐ నాయకులు అన్నారు. ఈ మేరకు కోటగిరి తహసీల్ కార్యాలయం వద్ద బుధవారం వారు ధర్నా చేశారు. మండల కార్యదర్శి విఠల్ గౌడ్, నల్ల గంగాధర్ , రాజు, రాములు, గజేందర్, వీరేశం, శంకర్, దత్తు తదితరులు పాల్గొన్నారు

సేంద్రియ సాగుకు నాళేశ్వర్ ఎంపిక



నవీపేట: ప్రకృతి వ్యవసాయ సాగులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్(ఎన్ఎంఎన్ఎఫ్) పథకానికి మండలంలోని నాళేశ్వర్ గ్రామాన్ని ఎంపిక చేసినట్లు ఏవో నవీన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో బుధవారం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు సేంద్రియ సాగు వైపు మొగ్గుచూపడం హర్షించదగిన విషయమన్నారు. పథకంలో భాగంగా మొదటి దశలో 125 మంది రైతులను ఎంపిక చేసి పలు సూచనలు చేశామన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు ద్యాగ సరిన్, ఏఈవో వసంత్‌కుమార్, మాజీ సర్పంచ్ నర్సింగ్‌రావ్, ప్రవీణ్, పోతన్న, రమేష్, సంపత్, బోజారామ్ పాల్గొన్నారు.

ఆస్పత్రి నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలి



వర్ని: మండల కేంద్రంలో నిర్మిస్తున్న 50 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి, ప్రారంభించాలని సీపీఎం పార్టీ ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ కోరారు. ఈమేరకు వారు బుధవారం వర్ని తహసీల్దార్ సాయిలుకు వినతిపత్రం అందజేశారు. నూతన ఆస్పత్రిలో పూర్తి స్థాయిలో స్టాఫ్ ఉండే విధంగా చర్యలు చేపట్టి ప్రారంభించాలని ఆయన కోరారు. నాయకులు నెల్లూరి లక్ష్మణ్, ఎర్ర సాయిబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సిద్ధాపూర్ రిజర్వాయర్ వద్ద అధికారుల సర్వే

వర్ని: సిద్ధాపూర్ రిజర్వాయర్ వద్ద అటవీశాఖ, రెవెన్యూ శాఖ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించారు. రిజర్వాయర్ పనులు త్వరితగతిన పూర్తయ్యేందుకు బాన్సువాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి నిన్న హైదరాబాదులో ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన నేపథ్యంలోబుధవారం రెవెన్యూ, అటవీశాఖ అధికారులు ప్రాజెక్టు నిర్మాణ పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు జాయింట్ సర్వే నిర్వహించారు. ఆయా శాఖల ద్వారా ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుగాఉన్న ప్రాంతాలను సర్వే నిర్వహించి క్లియరెన్స్ ఇచ్చేందుకు సర్వే చేశారు. నివేదికను త్వరలో జిల్లా స్థాయి అధికారులతో పాటు కలెక్టర్, కమిషనర్లకు అందజేస్తామని వారుతెలిపారు.

బోధన్ బల్దియాకు 516 ఇళ్లు

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఇటీవల ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి
- నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలని సూచిస్తున్న అధికారులు

బోధన్‌టౌన్(బోధన్): నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా బోధన్ బల్దియాకు 516 ఇళ్లు మొదటి విడతగా మంజూరయ్యాయి. బల్దియా పరిధిలో మంజూరైన ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఇటీవల భూమిపూజ చేసి ప్రారంభించారు. బల్దియా పరిధిలోని 38 వార్డుల్లోని ఇల్లు లేని నిరుపేదలు అనేక మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులు పరిశీలించిన అధికారులు తుదిజాబితాను బల్దియా కార్యాలయంలో నోటీసు బోర్డుపై ఏర్పాటు చేసి, కలెక్టర్‌కు పంపించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలని, 400 నుంచి 600 చదరపు గజాల విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టాలని గృహనిర్మాణ శాఖాధికారులు చెబుతున్నారు.



నాలుగు విడతల్లో బిల్లులు మంజూరు..

ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులకు ప్రభుత్వం 4 విడతల్లో బిల్లు రూ.5 లక్షలు మంజూరు చేయనుంది. ఇంటి నిర్మాణంలో బేస్‌మెంట్ వరకు పూర్తయితే రూ.లక్ష, రూఫ్ లెవల్ వరకు పూర్తయితే రూ.1.25 లక్షలు, స్లాబ్ నిర్మాణం పూర్తి అయితే రూ.1.75 లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తి అయిన అనంతరం రూ. లక్ష చొప్పున ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయనుంది.

వార్డు	మంజూరైన ఇళ్లు
1	15
2	09
3	13
4	12
5	06
6	08
7	09
8	09
9	16
10	13
11	09
12	11
13	19
14	18
15	29
16	06
17	14
18	07
19	09
20	09
21	24
22	16
23	28
24	12
25	26
26	09
27	12
28	18
29	08
30	17
31	06
32	18
33	13
34	18
35	20
36	21
37	10
38	13

సర్వే పారదర్శకంగా జరిగింది

ఇందిరమ్మ ఇళ్ల సర్వే బల్దియాలో పారదర్శకంగా సాగింది. లబ్ధిదారుల ఎంపిక మూడు విడతల్లో చేపట్టాం. అర్హుల తుది జాబితాను ఇప్పటికే కలెక్టర్‌కు పంపించాం. – వెంకట నారాయణ, మున్సిపల్ కమిషనర్

నిజాయితీగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం

ఎడపల్లి(బోధన్): స్థానికసంస్థల ప్రజాప్రతినిధులు నిజాయితీపరులుగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద, మధ్యతరగతి కుటుంబాలను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా ఉంటుందని అన్నారు. వచ్చే స్థానికసంస్థల ఎన్నికల్లో నిజాయితీ గల నాయకులను గెలిపించుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు. మండలస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాలలో అభివృద్ధి పనులను పరిశీలించి పనులు తొందరగా పూర్తయ్యేలా చూడాలన్నారు.



ఎడపల్లిలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

తహసీల్దార్ దత్తాత్రేయ, ఎంపీడీవో శంకర్‌నాయక్, నాయకులు పులి శ్రీనివాస్, బిల్లా రామ్మోహన్, నారాయణ చౌదరి, మల్కా రెడ్డి, అమానుల్లా, రవీందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

నిధులు మంజూరు చేయాలి

కమ్మర్‌పల్లి: బాల్కొండ నియోజకవర్గంలోని వివిధ మండలాల రైతాంగానికి నీరందించే చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతల పథకానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని మండల రైతులు కోరారు. ఈమేరకు వారు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి విన్నవించారు. మంత్రి నిధులు మంజూరు చేస్తామని హామీనిచ్చినట్లు రైతులు తెలిపారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంకెట రవి, రైతులు గడ్డం నర్సారెడ్డి, వేముల గంగారాం, వేముల చిన్న నర్సయ్య, రంజిత్ ఉన్నారు.



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసిన కమ్మర్‌పల్లి మండల రైతులు

సిబ్బంది సమయ పాలన పాటించాలి

- డీఎంహెచ్‌వో రాజశ్రీ
- కమ్మర్‌పల్లి పీహెచ్‌సీ తనిఖీ



మాక్లూర్ పీహెచ్‌సీలో..

కమ్మర్‌పల్లి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులతోపాటు, సిబ్బంది సమయపాలన పాటించాలని డీఎంహెచ్‌వో రాజశ్రీ అన్నారు. కమ్మర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈసందర్భంగా రాజశ్రీ మాట్లాడుతూ.. ఆస్పత్రికి వచ్చే గర్భిణులకు ప్రతి నెల వైద్యాధికారిచే పరీక్షలు చేయించాలని సూచించారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యాక్సినేషన్ వివరాలను వైద్యాధికారి డాక్టర్ నరసింహాస్వామిని అడిగి తెలుసుకున్నారు.



కమ్మర్‌పల్లి పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో రాజశ్రీ

మాక్లూర్‌లో..

మాక్లూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారాం తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాలు ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని, ముందస్తుగా తగిన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

అంబేడ్కర్ విగ్రహానికి అడ్డురావడం సరికాదు

నిజామాబాద్‌నాగారం : రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించుదామంటే అడ్డుకోవడం, నోటీసులు ఇవ్వడం సరికాదని మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారాం అన్నారు. 4వ టౌన్‌లో నోటీసులు జారీ చేశారని దీనికి నిరసనగా బుధవారం మాలమహానాడు జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్ అధ్యక్షతన నగరంలోని పూలాంగ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. గంగారాం మాట్లాడుతూ.. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా పూలాంగ్ చౌరస్తాలో నూతన అంబేడ్కర్ విగ్రహాన్ని ఖచ్చితంగా ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సక్కి ప్రభంజన్, నగర అధ్యక్షులు సక్కి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలుపుతున్న మాల మహానాడు నాయకులు

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి
- పలు గ్రామాల్లో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

రెంజల్(బోధన్): అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని కూనేపల్లి, బాగేపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరైన లబ్దిదారులకు బుధవారం ఆయన మంజూరు పత్రాలను అందించి, భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను కాంగ్రెస్ తీరుస్తుందన్నారు. మొదటి విడతలో అవకాశం లభించని వారికి రెండో విడతలో అందిస్తామన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మొబిన్‌ఖాన్, మాజీ జెడ్పీటీసీ నాగభూషణంరెడ్డి నాయకులు సాయరెడ్డి, ధనుంజయ్, సాయిబాబాగౌడ్, సురేందర్‌గౌడ్, సాయరెడ్డి, లింగం, సాయిలు, గణేశ్‌నాయక్, కార్తీక్‌యాదవ్, కిరణ్, జావీద్, కరణ్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్, తహశీల్దార్ శ్రావణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని నికాల్‌పూర్, అన్నారం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు బుధవారం కాంగ్రెస్ నాయకులు భూమిపూజ నిర్వహించారు. మండల అధ్యక్షులు గొడిసెరం భూమేశ్‌రెడ్డి, సుమన్, భీమ్‌నాయక్, గణేష్‌గౌడ్, ఇందిరమ కమిటీ సభ్యులున్నారు.



కూనేపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంతో పాటు దేగాం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు, అధికారులు భూమి పూజ చేశారు. ఆలూర్‌లో ఎంపీడీవో గంగాధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, నాయకులు ఉప్పునూతుల శ్రీనివాస్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ వైస్ మల్లా రెడ్డి, సంజీవ్, భాస్కర్, చిరంజీవి, నారాయణ, ఉదయ్, నవనీత్, దేగాం నాయకులు మల్లేష్, సాయిలు, సాయన్న, సంతోష్, గంగాధర్, ప్రభాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నికాల్‌పూర్‌లో భూమిపూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



గోవూరులో ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తున్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు

వర్ని(మోస్రా): మోస్రా మండలంలోని గోవురులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. కమిటీ సభ్యులు హనుమంత్‌రెడ్డి, రామ్‌రెడ్డి, గంగారాం, సుజాత, అరుణ, సుధాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

బాల్కొండ: బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్దిదారులతో కలిసి ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి ముగ్గు వేశారు. లబ్దిదారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



దేగాం గ్రామంలో..



చిట్టాపూర్‌లో..

పంట సాగు ఖర్చులు తగ్గించుకోవాలి

బోధన్: ఆధునిక సాంకేతిక సాగు పద్ధతులను అలంభించి, రసాయనిక ఎరువులను మోతాదుకు మించి వాడకుండా పంట సాగు ఖర్చులు తగ్గించుకోవాలని రుద్రూర్ ప్రాంతీయ వరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త సౌందర్య, ఫుడ్ సైన్స్అండ్ టెక్నాలజీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట్‌రెడ్డి రైతులకు సూచించారు. అధిక దిగుబడులు సాధించేందుకు సాంకేతికతను ఉపయోగించుకోవాలని తెలిపారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా బుధవారం సాలూర మండలంలోని జాడిజమాల్‌పూర్ రైతు వేదికలో పంట సాగు పద్ధతులు, సస్యరక్షణ మెళకువలు అంశాల పై రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు. భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం పాటించాలని సూచించారు. అధికారులు రాజు, ఉమా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం



మాక్లూర్: ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి కొండా గంగాధర్ విమర్శించారు. దాస్‌నగర్ చౌరస్తా వద్ద బుధవారం ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలతో కలిసి ఉద్యమాలు చేస్తామని అన్నారు. నాయకులు ఎల్లయ్య, సాయిలు, శ్రీనివాస్, సంపంగి గంగాధర్ ఉన్నారు.

పల్లెలపై పట్టింపేది?

- నిధులు లేక గాడితప్పుతున్న గ్రామ పంచాయతీల పాలన
- కార్యదర్శులపై తీవ్ర భారం

నందిపేట్(ఆర్మూర్): సర్పంచుల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి పల్లెపాలనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పంచాయతీ ఖాతాల్లో డబ్బులు లేక ఎన్నో పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. నిధులు సకాలంలో రాకపోవడంతో ఆ భారం పంచాయతీ కార్యదర్శులపై పడుతుంది. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

సొంతంగా ఖర్చుచేస్తూ..

సర్పంచుల పదవీకాలం ముగిసినప్పటి నుంచి పంచాయతీల నిర్వహణ భారం కార్యదర్శులపై పడింది. ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించినా ఒక్కసారి కూడ గ్రామాలకు రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. కార్యదర్శులే ముఖ్యమైన పనులు, సంతకాల కోసం ప్రత్యేకాధికారుల వద్దకు వెళ్లాల్సి వస్తుంది. నిధులు సక్రమంగా రాకపోవడంతో గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, కార్మికులకు వేతనాలు, ఇతర పనులకు కార్యదర్శులే సొంతంగా ఖర్చు చేస్తున్నారు. మరికొందరు వారి వేతనాలు విడుదల కాగానే అందులోంచి వెచ్చిస్తున్నారు. ఓ వైపు పంచాయతీల నిర్వహణ, మరోవైపు సర్వేలతో తమపై పనిభారం పెరగడంతో ఒత్తిళ్లకు గురవుతున్నామని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నందిపేట గ్రామ పంచాయతీ కార్యాలయం

నిధుల విడుదలకు చర్యలు

పంచాయతీలకు రావాల్సిన నిధుల విడుదల కోసం చర్యలు తీసుకుంటున్నాం. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. గ్రామాలలో 90శాతం వరకు పన్నులు వసూలు చేసి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. గ్రామాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని పనులు సక్రమంగా చేయిస్తున్నాం.
– శివకృష్ణ, డీఎల్‌పీవో, ఆర్మూర్ డివిజన్

అధ్వానంగా నిజాంసాగర్ కెనాల్

- చెత్తాచెదారం, పిచ్చిమొక్కలతో నిండిపోయిన కాలువ
- పట్టించుకోని అధికారులు

ఆర్మూర్‌టౌన్: గత కొన్ని సంవత్సరాల నుంచి పట్టణంలోని నిజాంసాగర్ కెనాల్ కాలువ నిర్వహణ పూర్తిగా అధ్వానంగా మారింది. రోడ్డు వెంట కాలువ ఉండడంతో చెత్తాచెదారంతో పూర్తిగా నిండిపోయింది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ వచ్చేసినప్పటికీ నిజాంసాగర్ కెనాల్ కాలువను బాగుచేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నిజాంసాగర్ కెనాల్ పూడిక పనులు చేపట్టాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కెనాల్‌ను ఆనుకొని పలువురు అక్రమంగా ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విషయమై ఇరిగేషన్, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు వచ్చినా పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కాలువలోని పేరుకుపోయిన పూడికను తొలగించాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.



పూడికను తొలగించాలి..

నిజాంసాగర్ కెనాల్‌లో పేరుకుపోయిన పూడికను, పిచ్చిమొక్కలను తొలగించాలి. లేకుంటే గుత్ప ఎత్తిపోతల ద్వార నీరు విడుదలైనప్పుడు చెరువులో కలుషితమైన నీరు వచ్చి చేరుతుంది. అధికారులు స్పందించి పూడికను తొలగించాలి.
– రాజ్‌కుమార్, రైతు, ఆర్మూర్

అధికారులు స్పందించాలి..

నిజాంసాగర్ కెనాల్‌లో చెత్తాచెదారం ఉండటంతో పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కలుషితమైన నీరు చెరువుల్లోకి రావడంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.
– గంగాధర్, ఆర్మూర్

సినిమా

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-3	సింగిల్(తెలుగు)-10.45, 1.30, 7.45 మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-4.15, 10.30
స్క్రీన్-4	శుభం(తెలుగు)-10.50, 7.55 ఏస్(తెలుగు)-1.30, 10.35 హిట్(తెలుగు)-4.40

మాంసం ధరలు (రూ..)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	97,600	వెండి(కిలో)	1,02,500
22 క్యారెట్స్	90,095		

– నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

ఈద్గాలో వసతులు కల్పించాలి

ఆర్మూర్‌టౌన్: బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణంలోని ఈద్గాలలో వసతుల కల్పన, స్టార్టర్ పరిశుభ్రం చేయించాలని ఆర్మూర్ మర్కజ్ కమిటీ సభ్యులు కోరారు. ఈమేరకు బుధవారం మున్సిపల్ కమిషనర్ రాజుకు వారు వినతి పత్రం అందజేశారు. మోనోద్దీన్, అతిక్, రహెమాన్, రిజ్వాన్, సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

మీనాక్షి నటరాజన్‌ను కలిసిన వినయ్‌రెడ్డి.

ఆర్మూర్‌టౌన్: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్‌ను హైదరాబాద్‌లో బుధవారం ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్మూర్ నియోజక వర్గం గురించి చర్చించినట్లు వినయ్‌రెడ్డి తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవీపేట: మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. మాజీ సర్పంచ్ నర్సింగ్‌రావ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు భీంరెడ్డి, పోతన్న, సంపత్, సాయిలున్నారు.

కమ్మర్‌పల్లి మండలంలో..



కమ్మర్‌పల్లి: మండలంలోని హాసకొత్తూర్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలకు మంజూరై సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. నాయకులు రవి, బుచ్చిమల్లయ్య, పాషా, ప్రవీణ్, రేవతి గంగాధర్, లింగారెడ్డి, మేడం రమేష్, ఎడ్ల శ్రీకాంత్, కుండేటి శ్రీను, బద్దం రవి, మొదిని శ్రీధర్, మేకల క్రాంతి, మల్లేష్ పాల్గొన్నారు.

సాలూర మండల కేంద్రంలో..

బోధన్: సాలూర మండల కేంద్రంలో బుధవారం వివిధ గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ చీల శంకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మందర్నా రవి, సాలూర సొసైటీ చైర్మన్ అల్లె జనార్దన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, శివాలయం కమిటీ చైర్మన్ లోకప్పగారి లక్ష్మణ్, నాయకులు అల్లె రమేష్, సాక్కం రవి, అనిల్ పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

రుద్రూర్: యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడంపై పోతంగల్ మండలం పీఎస్ఆర్ నగర్ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా బుధవారం గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ బాలరాజు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సాయినాథ్, అశోక్, నరసింగ్, రాజేష్ ఉన్నారు.

యువ కవుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

డొంకేశ్వర్(ఆర్మూర్): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్2న తెలంగాణ యువ కెరటాల పేరుతో హైదరాబాద్‌లో నిర్వహించే యువ కవుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ జాగృతి మండల అధ్యక్షుడు పాగెరి సంజీవ్ ఒక ప్రకటనలో కోరారు. సమ్మేళనానికి సాహితీవేత్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.